# అమల

**– భాగవతుల లలితశర్మ**



'అతను' తలవంచుకుని చకచకా అడుగులు వేసుకుంటూ వరండాకి ఆ చివర నుంచి నడిచి వస్తున్నాడు. ఈ మధ్య తరచుగా వస్తున్నా, అతన్ని నేను ఇన్నాళ్ళూ పట్టించుకోలేదు గానీ, ఈ మధ్య అపర్ణ మాటలు వింటూ ఉంటే నాకూ కాస్త ఆసక్తి కలిగింది. నిదానించి చూశాను. మనిషి ఏమంత అందగాడు కాకపోయినా, పాతికేళ్ళ వయసుకి ఉండవలసిన ఆకర్షణ, చురుకుదనం ఉన్నాయి. తెల్లటి దుస్తుల్లో హుందాగా, నీటుగా ఉన్నాడు. ఒడ్డూ పొడవూ మొత్తానికి 'మాన్లీ'గా ఉన్నాడు.

నన్ను సమీపించి తలెత్తి చూశాడు. నేను చూపులు మరల్చుకోలేదు. అతను మొహమాట పడుతూ అన్నాడు, "మిసెస్ అమలామూర్తిని ఓసారి పిలుస్తారా?"

"ఉండండి పిలుస్తాను! మీరు ఆమెకు...."

"నేను... నేను.... రత్నాకర్ అని చెప్పండి! ఆమెకు అర్థం అవుతుంది..." నేను స్టాఫ్

రూమ్‌లోకి వచ్చాను. అమల మంత్లీ టెస్ట్ కోసం క్వశ్చన్ పేపర్ సెట్ చేసుకుంటోంది. దగ్గరకు వెళ్ళి చెప్పాను "ఆమలగారూ! మీ కోసం రత్నాకర్ గారట... బయట వెయిట్ చేస్తున్నారు...." అందరి చూపులు అమల మీదకి మళ్ళాయి. అమల చటుక్కున సీటులోంచి లేచి గబగబా బయటికి వెళ్ళిపోయింది. అందరి చూపులూ ఆమెను వెంటాడాయి. ఆమె కనుమరుగయిన మరుక్షణంలోనే ఆ చూపులకి మాటలొచ్చాయి.

"రత్నాకర్ అంటే... ఆవిడ గారి స్నేహితుడు కాబోలు..."

"ఇంతకీ అది ఏ రకం స్నేహం అంటావ్!"

"ఇంకా అర్థం కాలేదా...."

"అలా ఎందుకనుకోవాలి?.... చుట్టమేనా కావచ్చుగా....!"

"చుట్టమైతే... ధైర్యంగా పరిచయం చెయ్యొచ్చుగా... ఫలానా అని..."

"ఔను సుమా! ఓ రోజు వాళ్ళు వరండాలో మాట్లాడుకుంటున్నారు. నేను పక్క నుంచి వెళ్తూ అటు చూసినా మర్యాదకైనా పరిచయం చెయ్యలేదు..."

"ఎంత దర్జాగా వెళుతుందో చూడు..."

"నా మొహం దర్జా! మనందరం ఏమనుకుంటామోనని లోలోపల చితుకూబతుకూ మంటూనే ఉంటుంది పాపం...!"

"ఇలాంటి వ్యవహారాల్లో మొహమాటాలూ, భయాలూ ఉండవులే!"

"అసలు ఇలాంటి వ్యవహారాలుండబట్టే కాబోలు... ఎవరితోనూ స్నేహం పెంచుకోకుండా 'మడి' కట్టుకుని దూరంగా మసులుతూ ఉంటుంది..."

"గొప్ప మడే!...."

నవ్వులతో ముగిసింది ఆ టాపిక్.

సాటి ఆడదాన్ని పట్టుకొని ఆమె పరోక్షంలో అన్ని మాటలంటూ ఉంటే నాకు 'ఏదో'గా అనిపించింది. ఇప్పుడు నేను నోరు విప్పి ఆమెను సపోర్టు చేశానంటే అందరూ కలిపి నా పీక నొక్కేసినా ఆశ్చర్యం ఏమీ లేదు.

ఒకరోజు అపర్ణ హడావుడిగా స్టాఫ్ రూమ్‌లోకి వచ్చింది. అందర్నీ ఉద్దేశించి "ప్లీజ్! లిజన్ టు మీ..." అంది గంభీరంగా. అపర్ణ వస్తూనే అలా అన్నదీ అంటే ఏదో స్పెషల్ న్యూస్ తెచ్చిందన్న మాటే! అందరూ చేస్తున్న పనులు ఆపేసి 'అటెన్షన్'లోకి వచ్చేశారు. నేను తల వంచుకుని నా పని చేసుకుంటున్నాను. చెప్పొద్దూ... నా చెవులు మాత్రం అపర్ణ చెప్పబోయే విషయానికి అప్పగించేశాను.

"నిన్న సాయంత్రం మన 'హీరోయిన్' తన 'హీరో'గారితో కలిసి ఆటోలో వెళ్తూ కనిపించింది. స్కూలు నుంచి తిన్నగా ఇంటికి వెళ్ళకుండా ఈవిడగారు 'అతడి'తో కలిసి షికార్లు కొడుతున్నదన్న మాట రోజూనూ!

"పోనిద్దూ.. ఆమెగారి గొడవ మనకెందుకూ..." అన్నాను మెల్లిగా.

అపర్ణ నా వైపు చురుక్కున ఓ చూపు విసిరింది.

"ఈ వేళ ఇంకా రాలేదేం చెప్మా!" అన్నారు ఎవరో!

"లేట్ పర్మిషన్ కాబోలు... ఏవో రాచకార్యాలుంటాయి మరి....

అన్నట్టూ... అసలు విషయం చెప్పనేలేదు చూశారా... నా మతి మండిపోనూ... ఈమెగారి భర్తకి 'పెరాలసిస్' అట. అందుకే ఈవిడ ఆటలు బాగా సాగుతున్నాయి." సాగదీసింది అపర్ణ.

"మనకెందుకూ... ఎవరిష్టం వాళ్ళది!" ఈసారి కాస్త గట్టిగానే అన్నాను. "అయినా స్టాఫ్ రూమ్‌లో ఇలాంటి కబుర్లేమిటి? అపర్ణ నా వేపు అదోలా చూసింది. స్వగతంలాగా అన్నది. "ప్చ్... సాటి ఆడది చెడిపోతూ ఉంటే చూస్తూ ఊరుకోలేం కదా!" బాధగా నిట్టూర్పు విడుస్తూ.

నేను అమల గురించి ఆలోచిస్తున్నాను. వయస్సు పాతిక పైనే ఉంటుంది. సన్నగా తెల్లగా నాజూగ్గా కనబడే అమలలో అందం కంటే ఆకర్షించేది ఇంకేదో ఉంది అనిపిస్తుంది. బహుశా, అది ఆమె హుందాతనంలోనూ, ఆమె కట్టుకొనే ఆ కాటన్ చీరల్లో వయసుకి మించి కనబడే పెద్దరికంలోనూ ఉందేమో అనిపిస్తుంది. ఎంతమందిలో ఉన్నా ఆమెలోని ఈ 'స్పెషల్ ఫీచర్' కొట్టొచ్చినట్టు కనబడుతుంది. నిండు కుండ లాంటి ఆమె స్వభావం ఎవరికీ సరిగా అంతుపట్టదు.

రెండు నెలల క్రితం ఒక రోజు మా హెడ్ మిస్ట్రెస్ అమలని స్టాఫ్ రోమ్‌లోకి తీసుకువచ్చి మా అందరికీ పరిచయం చేశారు. "ఈమె అమలా కృష్ణమూర్తి! కొత్తగా మన స్కూల్‌కి ట్రాన్స్‌ఫర్ అయి వచ్చారు. నైన్త్, టెన్త్ క్లాసులకి మేథ్స్ చెప్తారు!" అంటూ. అమల మా అందరివైపూ చూసి చిరునవ్వుతో నమస్కారం చేసింది. ఆ రోజు నుంచి ఈ రోజు దాకా ఆమెతో ఎవరికీ పరిచయం పెరగలేదు. ఎందరు ఎన్ని కబుర్లు చెప్పుకుంటున్నా తల పైకెత్తి ఎవరివైపూ చూడదు. తన పని తనదే! స్కూలుకి, టీచింగ్‌కి సంబంధించిన విషయాలు మాత్రం ఎవరో ఒకరిని అడిగి తెలుసుకుంటుంది. స్వవిషయాలు మాట్లాడేందుకసలు అవకాశమే ఇవ్వదు. "మీరు మరీ ముభావంగా ఉంటారు, కాస్త సరదాగా మాట్లాడొచ్చుగా మా అందరితో..." అని ఒకరిద్దరు అంటే, చిన్నగా నవ్వేసి ఊరుకుంది.





# రక్తపోటుని అదుపుచేయటం అసాధ్యం కాదు

రక్తపోటు అనగా, మన రక్తనాళాల ద్వారా రక్తం ప్రవహించేటప్పుడు రక్తనాళాల గోడలపై కొంత ఒత్తిడి పడడం సహజం. దీనినే రక్తపోటు అనగా బ్లడ్ ప్రెషర్ అంటారు. ఇది పసిపిల్లల దగ్గర నుండి ముసలివారి వరకు అందరికీ ఉంటుంది. కాని, ఇది ఎక్కువ అయినప్పుడు వైద్యపరంగా దానిని అధిక రక్తపోటు (హై బి.పి. లేదా హైపర్ టెన్షన్) అనీ, మామూలుకన్నా తక్కువ అయినపుడు లో బి.పి. లేదా హైపో టెన్షన్ అనీ అంటారు. దీనిలో చాలా రకాలు ఉన్నాయి. కానీ, పైన వివరించిన రెండూ అతి సాధారణమైనవి.

## పరిష్కారం

అధిక రక్తపోటు ఉన్నవారు సాధారణంగా చాలా మందులు వాడుతూ ఉంటారు. కాని చాలా కొద్దిమంది కేవలం ఆహారంలో స్వల్ప మార్పులు చేర్పులూ చేసుకుంటూ దీనిని అదుపులో పెట్టుకుంటుంటారు. ముఖ్యంగా దీనికి పరిష్కారం ఏ కారణం వల్ల రక్తపోటు వచ్చిందో ఆ కారణాన్ని నిర్మూలించడంపై వుంటుంది.

## రక్తపోటుకు కొన్ని కారణాలు

స్థూలకాయం, షుగరు, కొలెస్ట్రాల్, కిడ్నీకి సంబంధించిన వ్యాధులు స్ట్రెస్ (వత్తిడి)

- ఆహార విధానం అనగా దినచర్యలో ముఖ్యంగా తెలుసుకోవలసినది ఏంటంటే, ఉప్పు చాలా వరకూ తగ్గించడం. ఎందువల్ల అంటే ఉప్పులో ఉండేటటువంటి సోడియం క్లోరైడ్ వల్ల బ్లడ్ ప్రెషర్ పెరగడం జరుగుతుంది.
- మామూలుగా వండుకునే కూరలలో చాలా తక్కువ ఉప్పు వాడాలి. ఎందుకంటే సహజంగానే మన శరీరానికి రోజూ ఎంత ఉప్పు కావాలో, అది అన్ని పచ్చని ఆకు, కూరగాయలలోనూ ఉంటుంది. మళ్ళీ అదనంగా కలపవలసిన పని లేదు.
- వంటలలో వేసిన తక్కువ ఉప్పు తప్ప, డైనింగ్ టేబుల్‌పై మళ్ళీ సాల్ట్ వాడకూడదు.
- మాంసాహారం, మసాలాలు, పిండి వంటకాలు, నూనె పదార్థాలు వగైరా వంటివి తగ్గించాలి. ముఖ్యంగా పచ్చళ్ళు, ఇలాంటి వాటిలో ఉప్పు ఎక్కువ ఉంటుంది.
- రోజుకు కనీసం 12 నుండి 15 గ్లాసుల మంచినీళ్ళు తాగాలి. అనగా 3 నుండి 4 లీటర్లు. దీనివల్ల కిడ్నీలు శుభ్రంగా పనిచేస్తాయి. రక్తశుద్ధి జరుగుతుంది.
- రోజూ పొద్దున్నే ముఖం కడుక్కోగానే, రెండు లేదా మూడు గ్లాసుల మంచినీళ్ళు త్రాగి, 15-20 నిముషాల వ్యవధితో ఒక గ్లాసు బూడిద గుమ్మడికాయ రసం తీసుకోవాలి.
- రోజూ అత్యవసరమైతే తప్ప, కాఫీ/టీలు తీసుకోకూడదు. అది కూడా రెండుసార్ల కంటే మించకూడదు.
- ఒకవేళ సిగరెట్ అలవాటు ఉన్నట్లయితే తప్పకుండా మానెయ్యాలి. కనీసం 1 లేదా 2కు మించకుండా తగ్గించుకున్నట్లయితే రక్తపోటు, కొలెస్ట్రాల్ మన ఆధీనంలో ఉంటాయి.
- రోజుకు ఒక గ్లాసు క్యారెట్ రసం మధ్యాహ్నం తీసుకోవాలి. ముఖ్యంగా దీనిని మధ్యాహ్నం భోజనానికీ, సాయంత్రం టీకి మధ్యలో త్రాగాలి.
- రోజుకు కనీసం రెండు గ్లాసుల ఫ్రెష్ మజ్జిగ త్రాగాలి. ఇది పల్చగా ఉప్పు, చక్కెర లేకుండా తీసుకోవాలి.
- ఆహారంలో ఎక్కువగా ఉడకబెట్టిన కూరగాయలు, సీజనల్‌గా వచ్చేటువంటి పళ్ళు, మొలకెత్తిన ధాన్యాలు తీసుకోవాలి. దుంప పదార్థాలను తగ్గించాలి.

పైన వివరించిన విధంగా అన్ని సూత్రాలు పాటించినట్లయితే, అధిక రక్తపోటుకు మందులు వాడుతున్నవారు కూడా క్రమేపీ మందులు తగ్గించి, ముందుముందు కేవలం ఆహారంతోనే బి.పి.ని నియంత్రించవచ్చు.

కనీసం వారానికి ఒకసారైనా బి.పి.ని చెక్ చేయించుకుంటూ దానికనుగుణంగా ఆహారంలో మార్పులూ/చేర్పులూ చేసుకున్నట్లయితే ఇది ఏమీ అసాధ్యమైన విషయం కాదు.

**డాక్టర్ జి. గణేశ్, బి.ఎన్.వై.ఎస్. (మంగుళూరు)**
**హర్షిత ఆక్యుపంక్చర్ మరియు డైట్ క్లినిక్**
నెం. 17-105, శ్రీ పంచవటి, కమలానగర్,
చైతన్యపురి బ్రిడ్జి దగ్గర, దిల్‌సుఖ్‌నగర్,
హైదరాబాద్ - 500070
ఫోన్: 24151759 (క్లినిక్), 24033161 (ఇల్లు)
సెల్: 0-98490-62333, 9440-229230

“నా స్వభావమే అంత!” అన్నట్టు. ఏ పనీ లేనప్పుడు ఏదో ఒక పుస్తకం పట్టుకుని కూర్చుంటుంది తప్ప ఎవరితోనూ మాటలు కలపదు. కొందరికి ఒంటరితనంలోనే ఆనందం ఉంటుంది కాబోలు!

ఒకరోజు ‘ఫ్రీ’ పీరియడ్‌లో స్టాఫ్‌రూమ్‌లో కూర్చుని, హోంవర్కు కాపీలు దిద్దుతున్నాను. ప్యూన్ వచ్చి చెప్పాడు, “మేడమ్‌గారు మిమ్మల్ని పిలుస్తున్నారు” అంటూ. “ఎందుకయి వుంటుందీ...” అనుకుంటూ ఆఫీస్‌రూమ్‌లోకి వెళ్ళాను.

“మిస్ లీలా... అమలా కృష్ణమూర్తి రెండు రోజులు శెలవు పెట్టారు. ఇవాళా, రేపూ మీకు ‘ఫ్రీ’ పీరియడ్స్ ఉన్నాయి కదా, ఆమె క్లాసులు ఎంగేజ్ చెయ్యాలి” అన్నారు హెడ్ మిస్ట్రెస్.

ఎంతో ఎదురుచూస్తే వచ్చే ‘ఫ్రీ’ పీరియడ్స్‌లో మరొకరి క్లాసులు ఎంగేజ్ చెయ్యాలంటే ప్రాణం ఉసూరుమంటుంది. నా ఫీలింగ్స్ పైకి కనబడకుండా చిరునవ్వు మొహాన అతికించుకుని “యస్ మేడమ్!” అంటూ బయటి కొచ్చి అమల క్లాస్ రూమ్‌లోకి అడుగు పెట్టాను.

మర్నాడు స్కూల్ వదిలాక ఇంటికెళ్ళేముందు నా స్నేహితురాలు ‘దుర్గా’ క్లినిక్‌లో అడ్మిటయినట్టు తెలిసి ఓసారి చూద్దామని

## మంచి బ్రేక్

ఈశాడియోల్ సినిమాల్లోకి వచ్చిన తరువాత చేసిన ఏ ఒక్క సినిమా సూపర్ హిట్‌గా కాకపోయినా. కనీసం ఏవరేజ్‌గా కూడా ఆడలేదు. ప్రస్తుతం ఈషాడియోల్ యాక్ట్ చేసిన 'చురాలియాహై తుమ్‌నే' విడుదలవడానికి సిద్ధంగా ఉంది. ఇందులో సంజయ్‌ఖాన్ కుమారుడు జాయేద్‌ఖాన్ హీరో. అయితే ఈ చిత్రం హిట్ అవుతుందా లేదా అన్నది వేచి చూస్తేగానీ తెలియదు. ఈషాకు మాత్రం తన లక్ మీద నమ్మకం పోయిందని బాలీవుడ్ భోగట్టా. అయితే కూతురి కెరీర్‌ను వృద్ధిలోకి తీసుకురావడానికి తల్లి హేమమాలిని పడరాని పాట్లు పడుతోంది. నృత్యం ఆధారంగా చేసుకొని ఓ సినిమాను నిర్మించి కూతుర్ని ఎలాగైనా హిట్ హీరోయిన్‌గా చెయ్యాలని తాపత్రయపడుతోంది.



బయలుదేరాను. క్లినిక్ ముందు రిక్షా దిగిన నాకు కాస్త దూరంలో పళ్ళ దుకాణం ముందు నిల్చున్న వ్యక్తి మీద దృష్టి పడింది. ద్రాక్షపళ్ళు బేరమాడుతూ అమల పక్కనే అతను!

నా మనసు చివుక్కుమంది కొన్ని క్షణాలు. లీవ్ పెట్టి ఈమెగారు అతనితో... అపర్ణ మాటలు గుర్తొచ్చాయి ఆ క్షణంలో అనుకోకుండా. మరొకసారి అటు చూడాలనిపించక గబగబా అడుగులు ముందుకు వేశాను.

స్నేహితురాల్ని కలిసి కాసేపు కబుర్లు చెప్పి తిరిగి వస్తూ 'మేల్ వార్డు' ముందు నుంచి తాపీగా నడిచివస్తూన్న నాకు ఒక దృశ్యం కంటబడింది. అప్రయత్నంగా ఆగిపోయాను. ద్వారం పక్కనే ఉన్న బెడ్ మీద బల్లిలా అంటుకుపోయి ఉన్న ఒక వృద్ధుడు. ఆ మంచానికి దగ్గరగా స్టూలు మీద కూర్చున్న అమల! ద్రాక్షపళ్ళు ఒకొక్కటీ అతి శ్రద్ధగా వృద్ధుని నోటికి అందిస్తోంది. ఆయన బక్కచిక్కిన చేతిని పైకెత్తి వారిస్తున్నాడు. 'ఇదొక్కటే...' అంటూ బ్రతిమాలి తినిపిస్తోంది ఆమె.

అంతకు క్రితమే ఆమె మీద నాకు ఏర్పడిన దురభిప్రాయం తొలగిపోయి ఆ జాగాలో ఆశ్చర్యం చోటుచేసుకుంది. పలకరిద్దామని లోపలికి వెళ్ళాను. నన్ను చూస్తూనే ఆమె చిన్నగా నవ్వి లేచి నిలబడి 'రండి' అంటూ స్టూలు నా వైపు జరిపింది. పర్వాలేదు మీరు కూర్చోండి... ఫిమేల్ వార్డులో నా ఫ్రెండ్ ఒకామె ఉంటే చూసి వస్తున్నాను. అనుకోకుండా ఇక్కడ మీరు కనబడ్డారు" అన్నాను. నా చూపులు ఆ వృద్ధుని మీదే నిలిచాయి.

ఆయన నెమ్మదిగా నిద్రలోకి జారుకున్నారు.

"ఆయన మీ నాన్నగారా?"

అమల నా మాటను వినన‌ట్టే ఊరుకుని, భుజాన ఫ్లాస్క్ తగిలించుకుని "పాలు తీసుకురావాలి వస్తారా? అలా కేంటీన్‌కి వెళ్తూ మాట్లాడుకుందాం!" అంది చనువుగా. స్టాఫ్ రూమ్‌లో 'ఒంటిపిల్లి రాకాసి'లా కూర్చునే అమలేనా ఈమె అనిపించింది నాకు ఆ క్షణాన.

"పదండి నేనూ వస్తాను" అన్నాను ఆమెను అనుసరిస్తూ. వరండాలో నడుస్తూ ఆమె చెప్పింది "ఇవ్వాల్టికి ఇరవై రోజులైంది ఆయన్ని ఇక్కడ అడ్మిట్ చేసి. నిన్నయితే చాలా సీరియస్ అయిపోయింది. ఇవాళ కాస్త నయంగానే ఉన్నారు".

"ఇంతకీ జబ్బేమిటి మీ నాన్నగార్కి? మరి మీ వారు ఒక్కరూ ఇంటి దగ్గర... ఆయనకి పెరాలసిస్ అని విన్నాను!"

"ఈయన మా నాన్నగారు కాదు... నా భర్త!" అంది అమల. నేను ఆశ్చర్యపోతూ ఆమె ముఖంలోకి చూశాను. ఆమె ముఖంలో ఏ భావమూ కనబడలేదు నాకు. అతి మామూలుగా చెప్పుకుపోతోంది. పెరాలసిస్ కాదు! హార్ట్ ట్రబుల్! మీకు ఎవరు చెప్పారో గానీ... అది సరే, ఆయన మా అక్క భర్త! అంటే మా బావగారు. మా అక్క చనిపోయాక మా బావగార్ని కొన్ని అనివార్య కారణాల వలన చేసుకోవాల్సి వచ్చింది. నేనూ ఇష్టపడే చేసుకున్నాను. ఆయన చాలా మంచివారు..."

"మీ ఇద్దరికీ ఏజ్ గాప్ బాగా ఎక్కువే అనుకుంటాను..."

"మా అక్కకూ నాకూ కూడా ఏజ్ గాప్ ఎక్కువే మరి! ఈ జబ్బు నుంచి అలా అయిపోయారు గానీ. ఈ మధ్య దాకా చాలా యాక్టివ్‌గా వుండేవారు. మా మధ్య అంత ఏజ్ గ్యాప్ ఉన్నట్టే కనబడేది కాదు. జబ్బు కంటే నాకు అన్యాయం జరిగిపోయిందే అన్న బాధే ఆయన్ని ఎక్కువ బాధ పెడుతోంది ఈ మధ్య. ఎప్పుడో ఏదో జరిగినదానికి ఇప్పుడు బాధ పడ్డం... అది సరే... ఇంత కన్నా మంచి హాస్పిటల్‌కి తీసుకెళ్ళి మంచి ట్రీట్‌మెంట్ ఇప్పిస్తే మళ్ళీ మామూలుగా అయ్యే అవకాశాలున్నాయి అనిపిస్తోంది. ఒక నెల్లాళ్ళు సెలవు పెట్ట గలిగితే...."

ఆమె తన ధోరణిలో ఏవేవో చెప్తోంది. నేను వింటూనే ఉన్నాను. కాని మనసుని వేధిస్తున్న అసలు ప్రశ్నకి జవాబెలా రాబట్టను?

"మీకిక్కడ సహాయంగా ఇంకెవరూ లేరనుకుంటాను..."

"రత్నాకర్ అప్పుడప్పుడూ వస్తున్నాడు. అతనికి వైజాగ్‌లో ఉద్యోగం. సెలవు దొరికితే మా ఆయన్ని వైజాగే తీసుకెళ్ళి..."

ఆమె మాటలకి అడ్డు వస్తూ నేను అడిగాను.

"రత్నాకర్ అంటే... మీ... అదే... మీ బాయ్‌ఫ్రెండ్..."

"అతను నా బాయ్‌ఫ్రెండ్ కాదు, మా అక్క కొడుకు... అంటే నా సవతి కొడుకు!"

ఆమె కేంటీన్‌లో ప్రవేశించి ఫ్లాస్కులో పాలు పోయించుకుంది. పర్స్ తెరిచి డబ్బులిచ్చి వెనక్కి తిరిగి నడవసాగింది. నేను షాక్‌లోంచి తేరుకున్నాను. తనబడుతూన్న అడుగులతో వెనకబడిపోయాను నేను. అమలిన వ్యక్తిత్వంతో హుందాగా ముందుకే సాగిపోతోంది అమల....!

❀